క్లుప్తంగా

పైడితల్లి జాతర ప్రారంభం



అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

పొందూరు: ఉత్తరాంధ్ర కల్పవల్లి, పొందూరు పైడితల్లి అమ్మవారి 38వ జాతర ఆదివారం నుంచి ప్రారంభమైంది. ఉదయం ప్రత్యేక పూజలు అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని సాయంత్రం ఊరేగించారు. మహిళలు ముర్రాటలు సమర్పించారు. భక్తులకు అన్ని సదుపాయాలను కల్పించారు. మరుగుదొడ్లు, తాగునీరు, ప్రథమ చికిత్స వంటి సౌకర్యాలను కల్పించారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థిక సహాయం అందజేస్తున్న సర్పంచ్ సీతారాం, బాలు

ఎల్.ఎన్.పేట: మండలంలోని కొమ్మువలస గ్రామానికి చెందిన కురుమాన సూరమ్మ గత కొంత కాలంగా క్యాన్సర్, బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతోంది. ఆదివారం కొమ్మువలస గ్రామంలో రేపటి ప్రయోజనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధితురాలికి రూ.8 వేల ఆర్థిక సహాయం అందజేశారు. సర్పంచ్ రెడ్డి సీతారాం, కె.నాయుడు, బి.రాంబాబు, ఫౌండేషన్ చైర్మన్ భార్గవ్ (బాలు) అందించారు. ఫౌండేషన్ కోశాధికారి వి.వెంకటరమణ, రాంబాబులు పాల్గొన్నారు.

నేటి నుంచి నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం

నరసన్నపేట: స్థానిక ఉమామహేశ్వరాలయ ప్రాంగణంలో నిర్మించిన నవగ్రహ మండపం, విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవాలు సోమవారం నుంచి గురువారం వరకు నిర్వహించనున్నట్లు మార్పు వెంకటప్పలనాయుడు ఆదివారం తెలిపారు. మార్పు ఈశ్వరరావు, ఈశ్వరమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు విజయకుమార్ దంపతులు మండం నిర్మించారని, విగ్రహాలను వితరణ చేశారన్నారు. ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టారన్నారు. 15న అన్నదానం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

17 నుంచి జిల్లా స్థాయి షటిల్ టోర్నీ

నరసన్నపేట: స్థానిక జీసీ హోమ్‌లో ఈ నెల 17 నుంచి 19 వరకు శ్రీమిత్ర బ్యాట్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగదీష్ మెమోరియల్ జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ప్రతినిధి పెదిరెడ్ల రాము ఆదివారం తెలిపారు. ఈ నెల 15 వరకు జట్లు పేర్లు నమోదు చేసుకోవచ్చని, ముందుగా నమోదు చేసుకున్న 50 జట్లనే ఆడిస్తామన్నారు. డబుల్స్‌లోనే టోర్నమెంట్ ఉంటుందన్నారు. ఎంట్రీ ఫీజు రూ.300 చెల్లించాలన్నారు. విజేతలకు నగదు బహుమతి ఉంటుందన్నారు. సాయంత్రం 6 గంటల నుంచి మూడు రోజులు టోర్నీ నిర్వహిస్తామన్నారు. ఆసక్తి ఉన్నవారు 98663 44033, 95533 25636 నంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

14న విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

నరసన్నపేట: ఈ నెల 14వ తేదీ ఉదయం 11.30 నుంచి సీజీఆర్ఎఫ్ చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి బి.సత్యనారాయణ అధ్యక్షతన స్థానిక డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ కార్యాలయంలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను నిర్వహించనున్నారు. ఈ మేరకు టెక్కలి ఈఈ వీపీ రాజశేఖర్ ఆదివారం తెలిపారు. విద్యుత్ అంతరాయాలు, హెచ్చుతగ్గులు, బిల్లుల్లో సమస్యలు, కొత్త సర్వీసుల్లో జాప్యం, బిల్లుల్లో పేరు మార్పిడి, సరఫరా పునరుద్ధరణలో ఇబ్బందులు తదితర సమస్యలపై వినియోగదారులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు చేయాలన్నారు. చైర్మన్‌తోపాటు సీజీఆర్ఎఫ్ సభ్యులు పి.శ్రీనివాస్, ఎస్.హరిబాబు, ఆర్.సురేంద్రకుమార్ పాల్గొంటారని పేర్కొన్నారు.

ట్యాంక్ నిర్మాణం ప్రారంభం

పాతపట్నం: మేజర్ పంచాయతీలో తాగునీటి ఎద్దడి నివారణకు లక్ష లీటర్ల సామర్థ్యంతో సంపు (ట్యాంక్) నిర్మాణ పనులను వైఎస్సార్‌సీపీ నాయకుడు శిర్ల జోగారావు ఆదివారం ప్రారంభించారు. పాతపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని పంప్ హౌస్ వద్ద ఎమ్మెల్యే రెడ్డి శాంతి చొరవతో ఇంటింటి కుళాయి కనక్షన్ పథకంలో భాగంగా సంపు నిర్మాణం పనులు ప్రారంభించామని జోగారావు తెలిపారు. పనులు పూర్తయితే పంచాయతీలో తాగునీటి సమస్య పరిష్కారమవుతుందన్నారు.

నిఘా నేత్రాల మధ్య ఇంటర్ పరీక్షలు

హిరమండలం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నుంచి నిర్వహించనున్న ఇంటర్‌మీడియట్ పబ్లిక్ పరీక్షలు సీసీ కెమెరాల మధ్య నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ పి.ఈ.ఎస్.పట్నాయక్ తెలిపారు. కళాశాల గదుల్లో సీసీ కెమెరాలు అమర్చే పనులను ఆదివారం పరిశీలించారు. ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఈ పరీక్షలను ఇంటర్ బోర్డు నిర్వహిస్తుందన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు ఉంటాయన్నారు. ప్రథమ సంవత్సరం 238 మంది, ద్వితీయ సంవత్సర 245 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.

ప్రజాసంక్షేమం, అభివృద్ధే లక్ష్యం



నరసన్నపేట: పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



పాతపట్నం: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస: మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి
- ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం



మెళియాపుట్టి: కేక్ కట్ చేస్తున్న వైస్ ఎంపీపీ ఆదినాయుడు

ఆమదాలవలస: ప్రజలకు సేవ చేయడమే అజెండాగా తెలుగు నేలపై ఆవిర్భవించిన వైఎస్సార్‌సీపీ సరికొత్త రాజకీయాలకు వేదికగా నిలిచిందని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం ఆమదాలవలస పట్టణంలో స్పీకర్ క్యాంప్ కార్యాలయం వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్పీకర్ మాట్లాడుతూ వైఎస్సార్ మరణం నుంచి వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చే వరకు సుమారు పదేళ్లపాటు దేశ చరిత్రలో ఏ పార్టీ ఎదుర్కోనన్ని సవాళ్లు, ఆటుపోట్లు, దాడులను ఎదుర్కొందన్నారు. మాజీ ఎంపీ డి.వి.జి.శంకరరావు, జెడ్పీటీసీ బెండి గోవిందరావు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, సచివాలయాల కన్వీనర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్లు దుంపల శ్యామలరావు, జె.కె.వెంకబాబు, బోర చిన్నంనాయుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కూసుమంచి శ్యామ్‌ప్రసాద్, పార్టీ కార్యకర్తలు పొన్నాడ చిన్నారావు, కూన రామకృష్ణ, మామిడి రమేష్‌కుమార్, ఎం.ప్రభాకర్, పొదిలాపు తిరుపతి, ఎస్.రామారావు, కె.సత్యనారాయణ, విజయ్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ పేదల పార్టీ

నరసన్నపేట: పేదల పక్షాన నిలుస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తున్న పార్టీ వైఎస్సార్‌సీపీ అని నరసన్నపేట ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నైతిక విలువలే పునాదిగా పార్టీ ఆవిర్భవించిందన్నారు. గత నాలుగేళ్లుగా ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందారన్నారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, పోలాకి జెడ్పీటీసీ, బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జి ధర్మాన కృష్ణచైతన్య, ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలన దేశానికే ఆదర్శం

పాతపట్నం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. పాతపట్నం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఎంపీపీ దొర సావిత్రమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం.శ్యామ్‌సుందరరావు, ఏఎంసీ అధ్యక్షుడు కె.అర్జునుడు, జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షుడు జి.అప్పన్న, వీవర్స్ జిల్లా అధ్యక్షుడు ఎం.చంద్రయ్య, మండల ప్రత్యేక సలహాదారుడు ఎం.గణపతి, వైస్ ఎంపీపీ ఎస్.ప్రదీప్, పీఏసీఎస్ డైరెక్టర్ పడాల రంజీత్ నాయకులు బి.నారాయణమూర్తి, పి.మోహన్, బి.శ్రీరాములు, జి.రాము, కె.జానకమ్మ, టి.సుధాకర్, కె.లక్ష్మణరావు, ఎంపీపీటీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పేదల గుండెల్లో సీఎం జగన్..

హిరమండలం: ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదల గుండెల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెరగని ముద్ర వేశారని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు మీసాల వెంకట రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్ అన్నారు. మండలం కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్‌చేశారు. హిరమండలం ఉప సర్పంచ్ వి.బాలరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు యండవ ప్రసాద్, నక్క ఆనందరావు, శ్రీనివాసరావు, సురేష్ పాల్గొన్నారు.

మెళియాపుట్టిలో..

మెళియాపుట్టి: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వైస్ ఎంపీపీ ఆదినాయుడు ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు పాడి అప్పారావు, అనపాన రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు మండలంలో..

కొత్తూరు: మండలంలో వైఎస్సార్‌సీపీ వార్షికోత్సవాన్ని పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు కేక్ కట్ చేశారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, పార్టీ నాయకులు మెజ్జాడ చక్రపాణి, కామక త్రినాథరావు, పడాల లక్ష్మణరావు, బూర్లె శ్రీనివాసరావు, లోతుగెడ్డ తిరుపతిరావు, రాడ రాజు, వనుము లక్ష్మీనారాయణ, గండివలస ఆనందరావు పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీ ఆధ్వర్యంలో..

వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దివ్యాంగులు, రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. పార్టీ నాయకులు లోతుగెడ్డ తాతబాబు, ఎస్.రమేష్, ప్రత్యేక ఆహ్వానితుడు అంపిలి ప్రశాంత్, మాజీ సర్పంచ్ వెంకటకృష్ణ, వడమ శ్రీనివాసరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం

ఎల్.ఎన్.పేట: ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి అన్నారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని మోదుగువలస గ్రామం వద్ద ఉన్న దివంగిత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు రెడ్డి రామారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశ్వసనీయతకు ప్రతీక వైఎస్సార్‌సీపీ

ఆమదాలవలస: విశ్వసనీయతకు ప్రతీక వైఎస్సార్‌సీపీ అని పార్టీ నాయకుడు సువ్వారి గాంధీ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు సువ్వారి సత్యనారాయణ, ఆమదాలవలస మండల పార్టీ నాయకులు పెడాడ వైకుంఠరావు, బొడ్డేపల్లి మన్మథరావు, బగాది నేతాజీ, రాజశేఖర్ షణ్ముఖ, పైడి విజయ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆమదాలవలస: వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సువ్వారి గాంధీ



కొత్తూరు: కేక్ కట్ చేస్తున్న పార్టీ కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు



కొత్తూరు: దివ్యాంగులు, రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు, పార్టీ నాయకులు



హిరమండలం: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఎల్.ఎన్.పేట: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి

పోలింగ్‌కు సర్వం సిద్ధం



పొందూరు: ఎన్నికల ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

పొందూరు: ఈ నెల 13న జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు మండల కేంద్రంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు చేపట్టారు. తహసీల్దార్ ఎస్.రాంబాబు, ఎస్ఐ ఎస్.లక్ష్మణరావు ఏర్పాట్లను పరిశీలించారు. మొత్తం 2,583 ఓట్లకు గాను 4 బూత్‌లు కేటాయించారు. రూమ్ నంబర్ 28లో పోలింగ్ స్టేషన్ 62, రూమ్ నెంబర్ 29లో పీఎస్ 62ఏ, రూమ్ నెంబర్ 30లో పీఎస్ 63, రూమ్ నెంబర్ 11లో పీఎస్ 64లు కేటాయించారు.

నరసన్నపేట: ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండలంలో 2428 మంది ఓటర్లు ఉండగా.. వీరిలో 1663 మంది పురుషులు, 765 మంది మహిళా ఓటర్లున్నారు. మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాట్లు చేశారు. తహసీల్దార్ ఎ.సింహాచలం, రెవెన్యూ అధికారులు ఆదివారం పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఏర్పాట్లను సమీక్షించారు.

సారవకోట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రానికి ఎన్నికల సిబ్బంది, బందోబస్తు నిర్వహించేందుకు పోలీసులు ఆదివారం చేరుకున్నారు. 1102 మంది పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.



బూర్జ: పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఎన్నికల సిబ్బంది

బూర్జ: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరుగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సిబ్బంది చేరుకున్నారని తహసీల్దార్ ఎస్.రమణారావు తెలియజేశారు. ప్రిసైడింగ్ అధికారి, నలుగురు పీఓలు, రూట్ ఆఫీసర్, ఇతర తదితరులు ఆదివారం చేరుకున్నారన్నారు. ఓటర్లు విధిగా ఒరిజనల్ గుర్తింపు కార్డు తీసుకురావాలన్నారు. ఆధార్, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు తదితర కార్డుల్లో ఏదైనా ఒకటి ఉండాలన్నారు.

సరుబుజ్జిలి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న సరుబుజ్జిలి జెడ్పీ హైస్కూల్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఎటువంటి కవ్వింపు చర్యలకు పాల్పడినా కఠిన చర్యలు ఉంటాయని తహసీల్దార్ బమ్మిడి రమేష్‌కుమార్ ఆదివారం తెలిపారు. సోమవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికల కేంద్రం ఆవరణలో ఎటువంటి ఆయుధాలు, మందుగుండు పదార్థాలు వినియోగించరాదని వెల్లడించారు.

పోలాకి: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలు (49, 50) వద్ద అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. సాయంత్రం వరకు ఫారం-10 అనుమతించకపోవటంతో ఏజెంట్లు వెనుదిరిగారు. తరువాత అనుమతించినప్పటికీ.. అప్పటికే ఏజెంట్లు ఇళ్లకు వెళ్లపోయారు. బీజేపీ ఏజెంట్లు మాత్రం అందుబాటులో ఉండగా.. జనరల్ ఏజెంట్ సంతకంపై పీఓ హన్మంతరావు అభ్యంతరం తెలపటంతో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు వాగ్వాదానికి దిగారు. కాసేపటి తరువాత ఫారం-10ను అనుమతించారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మండల పరిషత్ సలహాదారు ఎం.బైరాగినాయుడు, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు పోలింగ్ బూత్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.

ఆమదాలవలస: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్నికల ఏర్పాట్లను ఏఆర్ఓ గణపతిరావు ఆదివారం పరిశీలించారు. నాలుగు మండలాల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. నాలుగు మండలాల్లో 8015 మంది ఓటర్లు ఉన్నారన్నారు.

పాతపట్నం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు రెండు పోలింగ్ కేంద్రాలు (5, 6) సిద్ధం చేశారు. 1,677 మంది పట్టభద్రుల ఓటర్లు ఓటును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్ఐ కామేశ్వరావు తెలిపారు.

మెళియాపుట్టి: చాపర జిల్లా పరిషత్ పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ సరోజిని తెలిపారు. ఆదివారం ఆమె ఏర్పాట్లను పరిశీలించారు. 852 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు.



పోలాకి: పోలింగ్ బూత్ వద్ద ఏర్పాట్లును పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆమదాలవలస: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏఆర్ఓ గణపతిరావు



మెళియాపుట్టి: చాపరలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ సరోజిని

రాజగోపాలరావు సేవలు చిరస్మరణీయం



ఆమదాలవలస రూరల్: బొడ్డేపల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస రూరల్: దివంగత ఎంపీ, రాజకీయ కురువృద్ధుడు బొడ్డేపల్లి రాజగోపాలరావు జిల్లాకు చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. రాజగోపాలరావు శత జయంతి సందర్భంగా ఆదివారం మండలంలోని అక్కివరం పంచాయతీ కొత్తరోడ్డు జంక్షన్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. స్పీకర్ మాట్లాడుతూ ప్రజల మనసులు గెలిచి ప్రజాసేవలో రాజకీయ లెజెండ్‌గా పేరుపొందిన రాజగోపాలరావు ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆరు పర్యాయాలు శ్రీకాకుళం ఎంపీగా ఎన్నికై జిల్లా అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని, ఆమదాలవలస నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ సహకారంతో కాళింగ సామాజిక వర్గాన్ని వెనుకబడిన సామాజిక వర్గంలోకి చేర్పించేలా దోహదపడ్డారని తెలిపారు. జిల్లా అభివృద్ధికి కృషి చేసిన రాజగోపాలరావును రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తిగా భావించకుండా జిల్లా ప్రధాతగా చూడాలన్నారు. జెడ్పీటీసీ బెండి గోవిందరావు, సర్పంచ్ మెట్ట శారద, కళింగ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు డాక్టర్ పొట్నూరు సూర్యం, వైఎస్సార్‌సీపీ నాయకులు గురుగుబెల్లి సీలారావు, బెండి జయరాం తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాలరావు సేవలు మరువలేనివి..

ఆమదాలవలస రూరల్: వ్యవసాయరంగ అభివృద్ధికి కృషి చేసిన మాజీ ఎంపీ బొడ్డేపల్లి రాజగోపాలరావు సేవలు మరువలేనివని మాజీ మున్సిపల్ చైర్మన్, ఆయన మనవడు బొడ్డేపల్లి రమేష్ అన్నారు. మండలంలో అక్కులపేట జంక్షన్‌లో ఉన్న రాజగోపాలరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. రమేష్ మాట్లాడుతూ వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. వంశధార ప్రాజెక్ట్‌కు అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి సంజీవయ్యతో కలిసి శంకుస్థాపన చేసిన ఘనత రాజగోపాలరావుకే దక్కుతుందన్నారు. ఆమదాలవలస, రాగోలు, నైరా ప్రాంతాల్లో వ్యవసాయ పరిశోధనా స్థానాలను ఏర్పాటు చేసి వ్యవసాయరంగానికి కృషి చేశారని, వంశధార నదిపై నిర్మించిన సాగునీటి ప్రాజెక్ట్‌కు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి బొడ్డేపల్లి రాజగోపాలరావు (బీఆర్ఆర్) వంశధార ప్రాజెక్ట్‌గా నామకరణం చేయడంపై ఆయన కృషిని తగిన ఫలితం లభించిందన్నారు. సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతి, మండల సర్వేయర్ బొడ్డేపల్లి గోవిందరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బొడ్డేపల్లి రాజగోపాలరావు మహానేత

నరసన్నపేట: శ్రీకాకుళం ఎంపీగా సుదీర్ఘ కాలం పని చేసి జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసిన బొడ్డేపల్లి రాజగోపాలరావు మహానేత అని నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి అన్నారు. శత జయంతి ఉత్సవాల్లో భాగంగా నరసన్నపేటలో ఆదివారం బొడ్డేపల్లి చిత్రపటానికి నివాళులర్పించారు. కాళింగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాజగోపాలరావు సేవలను ఎంపీపీ కొనియాడారు. న్యాయవాది రోణంకి కృష్ణంనాయుడు, యూటీఎఫ్ ప్రతినిధి బమ్మిడి శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ కాళింగ కులంతోపాటు ఇతర కులాల అభివృద్ధికి రాజగోపాలరావు ఎంతో కృషి చేశారన్నారు. ఆయన విగ్రహాలు అన్నిచోట్లా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఆయన నింపిన స్ఫూర్తితో కాళింగ సామాజిక వర్గానికి అండగా నిలవాలని స్థానిక కాళింగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉప్పాడ పూర్ణారావు కోరారు. కాళింగ సంక్షేమ సంఘం ప్రతినిధులు గిరిధర్, సువ్వారి మురళీధరరావు, జి.గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



నరసన్నపేట: బొడ్డేపల్లి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, తదితరులు



ఆమదాలవలస రూరల్: రాజగోపాలరావు విగ్రహానికి నివాళులర్పిస్తున్న రమేష్

పంట కోత ప్రయోగంతో మేలు

కొత్తూరు: మండలంలోని శోభనాపురంలో ప్రకృతి వ్యవసాయం సాగు చేస్తున్న ఊయక జీవమ్మ పొలంలో గులిరాగి (చోడి)లో ఆదివారం పంట కోత ప్రయోగం చేశారు. 25 చదరపు మీటర్లలో 15 కిలోల రాగులు దిగుబడి వచ్చినట్లు ఎంటీ సూర్యనారాయణ తెలిపారు. ప్రధాన పంటగా గులి రాగిని సాగు చేయగా.. అంతర పంటలుగా కూరగాయల పంటలు సాగు చేయడం జరిగింది. ఇంత వరకు రూ.2410 విలువ చేసిన కూరగాయలు అమ్మటం జరిగిందని జీవమ్మ చెప్పారు. అంతర పంటలతో వచ్చిన ఆదాయంతో ప్రధాన పంటకు ఇంతవరకు రూ.1,550 ఖర్చు చేసినట్లు జీవమ్మ తెలిపారు. రక్షణ పంటగా వేసిన మొక్కజొన్న వల్ల అధిక ఆదాయం వస్తుందన్నారు. కొత్తూరు వ్యవసాయ సబ్ డివిజన్ యాంకర్ బాబాజీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.



పంట కోత ప్రయోగం చేస్తున్న ప్రకృతి వ్యవసాయం ఎంటీ సూర్యనారాయణ